APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 03 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 292 | పేజీలు : 12 | వెల : 5/-



అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత

- కాంగ్రెస్, బిఆర్‌ఎస్ సవాళ్ల పర్వం
- తెలంగాణ భవన్ వద్ద హరీష్ తదితరుల అరెస్ట్
- గన్‌పార్క్ వద్ద చర్చకు సిద్ధం అంటూ మంత్రుల బైఠాయింపు



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లతో పాలిటిక్స్ హీటెక్కాయి. కాంగ్రెస్ పార్టీ రెండున్నరేండ్ల చెత్త పాలనపై బీఆంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తాననిస్పష్టం చేశారు. డేట్ అండ్ టైం ప్లేస్ ఏదైనా సరే.. 'వరంగల్ ప్రెస్‌క్లబ్‌లోనా? అశోక్‌నగర్‌లోనా? అసెంబ్లీలోనా? వేదిక ఏదైనా బీఆర్‌ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనా వైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని చాలెంజ్ చేశారు. కాగా, కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు గురువారం 11 గంటలకు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో

మిగతా 2వ పేజీలో..



## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** అసత్యాలతో ప్రజలను మభ్యె పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు.

2 లో..

# మూసీ మొదటి దశకు కేబినెట్ ఆమోదం

- రూ.7,345కోట్లతో మొదటి దశ పనులకు గ్రీన్ సిగ్నల్
- వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తూనే కోర్టులో సవాల్
- ఇక స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లకు కూడా మధ్యాహ్న భోజనం
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మొత్తం 6,278 పోస్టుల మంజూరు
- గిడ్డంగులు, నవోదయ విద్యాలయాలకు పలుచోట్ల భూ కేటాయింపులు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది. కేబినేట్ వివరాలను మంత్రులు

మిగతా 2వ పేజీలో..



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు టెండర్లు

- తుది దశలో స్థలాల సేకరణ
- దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

# బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తామని మోసం

- అమాయకులకు డబ్బు ఆశ చూపి దోపిడీ
- పోలీసుల వేషంలో బెదరించి లూటీలు
- సత్తుపల్లి గంగారాం డెకాయిటీ కేసును ఛేదించిన పోలీసులు
- 12 మంది నిందితుల అరెస్ట్..
- మరో ఇద్దరి కోసం గాలింపు
- దోపిడీదారుల్లో ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నట్లు గుర్తింపు



**ఖమ్మం, నీలగిరివార్త :** బ్లాక్‌మనీని వైట్‌గా మారుస్తామని అమాయకులకు ఆశ చూపించి.. అనంతరం పోలీసుల వేషంలో బెదిరించి నగదు దోచుకున్న ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారంలో జరిగిన సంచలన డెకాయిటీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలోని సత్తుపల్లి పోలీస్ ప్రత్యేక బృందాలు ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి మొత్తం 12 మంది నిందితులను అరెస్ట్ చేశారు. శాంతిభద్రతలను

మిగతా 2వ పేజీలో..

## బాసర దొంగలు పట్టివేత

**వెండి కిరీటం స్వాధీనం**



**నిర్మల్, నీలగిరివార్త :** బాసర అమ్మవారి ఆలయంలో చోరీ అయిన అమ్మవారి వెండి కిరీటం, వెండి పట్టీ దొరికినట్లు జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ప్రకటించారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఎస్పీ

మిగతా 2వ పేజీలో..



## కేబినేట్ భేటీకి కొండా సురేఖ గైర్హాజర్

**యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు విషయంలో కినుక**

2 లో..

# మాజీ డిజిపిలకు భద్రత తగ్గింపు!

- బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కట్
- తెలంగాణ పోలీస్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్టులలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేంకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## ఇప్పట్లో పెట్రో ధరలను తగ్గించలేం

- ఇంకా నష్టాల్లోనే చమురు కంపెనీలు
- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పెంచిన పెట్రో ధరలను ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇప్పటికీ పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తున్నా యని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ అన్నారు.

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

- పాలనలో విస్తృతంగా సాంకేతికత వినియోగం
- ఐటీ నుంచి ఏఐ వరకు ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం
- పేదలు, ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పి4
- స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' లో చంద్రబాబు




**తిరుపతి, నీలగిరివార్త :** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. 'స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని పలు కీలకసూచనలు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్, కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్, నీతి ఆయోగ్ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ కె.వి. రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్థికాభివృద్ధి, పాలన, డేటా ఆధారిత నిర్ణయాలు వంటి అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను విజయవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యం. ప్రణాళికల రూపకల్పన నుంచి వాటి అమలు వరకు అనుసరించాల్సిన వ్యూహాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు. భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో డేటా, సాంకేతికత పాత్రపై

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ వ్యవసాయంపై ఇండోనేషియా ఆసక్తి

- వ్యవసాయ సంచాలకునితో బృందం భేటీ
- పలు పంటల విధానంపై వివరించిన డా. గోపి



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఇండోనేషియా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం తెలంగాణ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని సందర్శించింది ఆహార భద్రత, వ్యవసాయ స్వయం సమృద్ధి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు భారత పర్యటనలో భాగంగా ఇండోనేషియా దేశానికి చెందిన నలుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం తెలంగాణ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపిని మర్యాదపూర్వకంగా కలిసింది. సమావేశంలో తెలంగాణ వ్యవసాయరంగం పురోగతి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయంలో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులు

మిగతా 2వ పేజీలో..



## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

**వాణిజ్య ఉత్పత్తిలోకి 176మెగావాట్ల సోలార్ విద్యుత్**

**కరీంనగర్, నీలగిరివార్త :** రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి దశలోకి చేరుకుంది.

2 లో..

# బోడుప్పల్‌లో కవిత భూ పోరాటం

**అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను బోడుప్పల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో భూ పోరాటానికి టీఆర్‌ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆర్‌ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆర్‌ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్‌లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, మహిళల

మిగతా 2వ పేజీలో..

## గంజాయి పోస్ట్!



- తెలివిమీరిన గాంజా స్మగ్లర్లు
- స్పీడ్ పోస్ట్ ద్వారా పార్శిళ్లు
- హైదరాబాద్ పోలీసులు గుర్తింపు
- వివరాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

2 లో..

# కళ్లు చెదిరే ఆస్తులు..బంగారం, వెండి, నగదు

- ఓ డిఎస్పీ అక్రమాస్తుల విలువ 200 కోట్ల పైమాటే
- డిఎస్పి భీమిరెడ్డి నివాసాల్లో ఎసిబి సోదాలు
- అక్రమాస్తుల కేసులో అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పని చేస్తున్న భీమ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లుచెదిరే

మిగతా 2వ పేజీలో..



# జన్మతః పిల్లల పౌరసత్వం కేసు

- సుప్రీం తీర్పుతో ఊరట చెందిన ఎన్నారైలు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిటిషన్ కొట్టివేత



**న్యూయార్క్, నీలగిరివార్త డెస్క్:** విదేశీ వలసదారుల పిల్లల పౌరసత్వాన్ని పరిరక్షిస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారతీయ అమెరికన్ల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీయుల పిల్లలకు పౌరసత్వం నిరాకరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలు కలిగిన వారి పిల్లలు అమెరికాలో జన్మిస్తే.. వారిని అమెరికన్లుగానే

మిగతా 2వ పేజీలో..

# సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

**ఏజెన్సీలో అదనంగా 2వేల ఇందిరమ్మ ఇళ్లకు వినతి**



**హైదరాబాద్, నీలగిరివార్త :** సచివాలయంలో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివాసి , గిరిజన శాసన సభ్యులు కలిశారు. పలు అంశాలపైన సీఎం కి వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలన్నారు.

# కేబినేట్ భేటీకి కొండా సురేఖ గైర్హాజర్

**యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు విషయంలో కినుక**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశానికి ఆమె రాకపోవడంపై సచివాలయ వర్గాలతో పాటు రాజకీయంగానూ పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, గురువారం కేబినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయని అంతా భావిస్తున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొండా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది.

# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

**తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద స్వాగతం**




**శ్రీనగర్, నీలగిరివార్త డెస్క్:** హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకు ముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

# గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

**స్పీడ్ పోస్ట్ ద్వారా పార్శిళ్లలో గంజాయి**



**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్శిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్శిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ నగర్, గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్శిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్శిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్శిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని..జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు.

# బోడుప్పల్‌లో కవిత భూ పోరాటం

మొదటిపేజీ తరువాయి..

రక్తం చిందిందని కవిత అన్నారు. బొల్లారం పీఎస్ వద్ద టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏమీ అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

# జన్మతః పిల్లల పౌరసత్వం కేసు

మొదటిపేజీ తరువాయి..

పరిగణించాలని కోర్టు తీర్పునిచ్చింది. దీనిపై ఇండో అమెరికన్లు హర్షం చేస్తున్నారు. ఈ తీర్పు అమెరికాలోని వలస కుటుంబాలకు గొప్ప భరోసా కల్పించిందంటున్నారు. ట్రంప్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ప్రత్యక్షంగా ప్రభావితం అయ్యేది భారత్, దక్షిణాసియా వలస కుటుంబాలేనన్నారు. అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన ఈ తీర్పు 'చరిత్రాత్మక విజయం' అని పలువురు ఎన్నారైలు అభివర్ణించారు. దాదాపు 52 లక్షల మంది ఇండో అమెరికన్లలో 12 లక్షల మందికి పైగా ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎఫ్ఐఐడీఎస్ అధ్యక్షుడు ఖండేరావ్ కంద్ తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం 6 నుంచి 7 లక్షల మంది హెచ్1బీ వీసాదారులు ఉన్నట్లు తాజా అంచనాలు పేర్కొంటున్నాయి. వారిలో 70 శాతానికి పైగా భారతీయులే ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో హెచ్1బీ వీసాదారులకు ఊరట లభించనుంది.

# సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?



**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** అసత్యాలతో ప్రజలను మభ్యే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విసిరిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు టెండర్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్, నీలగిరివార్త :** క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

**కరీంనగర్, నీలగిరివార్త :** రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చిం ది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజమాన్యం చేపట్టింది. 176 మెగావాట్ల కంబైన్డ్ సోలార్ ప్రాజెక్టుకు



సంబంధించి తొలిదశ వంద మెగావాట్లు గత మే 2న, రెండో దశ 34.4 మెగావాట్లు మే29న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. తాజాగా మిగిలిన 41.6 మెగావాట్లు మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 90,899 మెగావాట్లకు, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,819 మెగావాట్లకు పెరిగింది.

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఇదిలావుంటే గురుకులాల్లో టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చల్లో ట్విస్టు చోటు చేసుకుంది. కేటీఆర్, హరీశ్ రావు గన్‌పార్క్‌కు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురుకులాల్లో అవినీతిపై చర్చకు హరీశ్ రావు సిద్ధమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్ బయలు దేరారు. గురుకులాలపై చర్చకు మేము ప్రెస్‌క్లబ్ రమ్మంటే మంత్రులు గన్‌పార్క్ రమ్మన్నారు. మాకు ఎలాంటి భేషజాలు లేవు. మీరు రమ్మన్నారు మేము వస్తున్నామని తెలిపారు. చర్చకు ఎక్కడికైనా మేము సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి గొడవలు వద్దు కూర్చొని మాట్లాడుకుందామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు వెళ్తే..కేటీఆర్ చర్చించేందుకు రెడీగా ఉన్నారని పేర్కొన్నారు.కాగా, గన్‌పార్క్‌కు బయలు దేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముగ్గురు మంత్రులు రమ్మంటేనే మేము వెళ్తున్నాం. ఎందుకు ఆపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు.

# బాసర దొంగలు పట్టివేత

మొదటిపేజీ తరువాయి..

జానకీ షర్మిల.. దొంగతనం జరిగిన తీరు దోపిడీదారులను పట్టుకున్న వివరాలను వెల్లడించారు. బాసర ఆలయంలో పెద్ద వెండి కిరీటం దొంగతనం జరిగినట్లు కంప్లయింట్ వచ్చిందన్నారు. విచారణ చేపట్టగా.. అంతర్ రాష్ట్ర దొంగల పనిగా గుర్తించినట్లు వెల్లడించారు. దొంగతనం చేసినోళ్లను పల్లపు ఏడుకొండలు, గైని రామకృష్ణ, కొడమ ఆనంద్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. రైల్వే సౌకర్యం ఉన్న ప్రాంతాల్లోని ఆలయాల్లో చోరీ చేయటం వీళ్ల ప్రత్యేకంగా వెల్లడించారు ఎస్పీ. బాసర ఆలయంలో కొట్టేసిన వస్తువులను అమ్మటం కోసం రైలులో నాందేడ్ వెళుతుండగా పట్టుకున్నామని.. వారి నుంచి ఒక కిలో 220 గ్రాముల వెండి కిరీటం, 260 గ్రాముల వెండి పట్టీ స్వాధీనం చేసుకున్నట్లు జానకీ షర్మిల తెలిపారు.. బాసర ఆలయంలో చోరీ జరిగిన వెంటనే.. దొంగల గాలింపు కోసం ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని.. అత్యంత వేగంగా కేసును చేధించామని వివరించారు. చాలా తక్కువ సమయంలోనే ఎంతో చాకచక్యంగా దొంగలను పట్టుకుని.. వస్తువులను స్వాధీనం చేసుకున్న పోలీసులను అభినందిస్తూ.. ప్రోత్సహకాలు అందించారు.

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్నారు. ప్యానల్ చర్చల్లో పాల్గొన్న నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా నియోజకవర్గాల వారీగా రూపొందిస్తున్న విజన్ ప్లాన్, పి4 కార్యక్రమం, గ్రామ స్థాయి డేటా సేకరణ, పాలనలో కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కనిపించడం లేదని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సాంకేతికతను పాలనలో విస్తృతంగా వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.ఐటీ నుంచి ఏఐ వరకు ప్రతి ఆధునిక సాంకేతికతను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగిస్తు న్నామని చెప్పారు.

# తెలంగాణ వ్యవసాయంపై ఇండోనేషియా ఆసక్తి

మొదటిపేజీ తరువాయి..

ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, పంపిణీపై వివరించగా, తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ అధికారులు విత్తన ధృవీకరణ, నాణ్యత నియంత్రణ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా, రైతు బీమా, ప్రకృతి వ్యవసాయం, నేల ఆరోగ్య నిర్వహణ, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ డ్రోన్ల వినియోగం, జాతీయ ఆహార భద్రతా మిషన్, పప్పుధాన్యాల అభివృద్ధి కార్యక్రమం, నూనెగింజల ఉత్పత్తి ప్రోత్సాహక పథకం, డిజిటల్ క్రాప్ సర్వే, అగ్రి స్టాక్ (ఫార్మర్ రిజిస్ట్రీ), యూరియా బుకింగ్ యాప్, ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్, రైతు వేదికలు, రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ వంటి వినూత్న కార్యక్రమాల అమలు, వాటి ప్రయోజనాలను అధికారులు వివరించారు.

# మూసీ మొదటి దశకు కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి, సీతక్క వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు.దీని స్థానంలో విబి జిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినేట్ నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్ , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సనత్‌నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్–ఎ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు.

# బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తామని మోసం

మొదటిపేజీ తరువాయి..

కాపా డాల్సిన పోలీసులే ఈ దోపిడీ ముఠాలో భాగస్వాములు కావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. అరెస్టైన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. నిందితుల్లో ఓ కానిస్టేబుల్, ఆర్ఎస్సై కూడా ఉన్నట్లు తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం..గత నెల 25న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పట్టణ సీఐ టి.శ్రీహరి కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గంగారం శివారులో నిర్వహిస్తున్న తనిఖీల్లో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం తెలిసింది. దర్యాప్తులో ఏలూరు జిల్లా వెంకటాపురానికి చెందిన ఈద చంటిబాబు ఈ ముఠా సూత్రధారిగా గుర్తించారు. అతడు మరో 13 మందితో కలిసి వివిధ సిమ్‌కార్డుల ద్వారా అమాయకులకు ఫోన్ చేసి, తాము రియల్ ఎస్టేట్ వ్యాపారులమని.. తమ వద్ద ఉన్న బ్లాక్‌మనీని వైట్‌మనీగా మార్చుకోవాల్సి ఉందని నమ్మించేవారు. రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఆశ చూపించి బాధితులను నిర్ణయించిన ప్రాంతానికి రప్పించేవారు. బాధితులు నగదు తీసుకొచ్చిన తర్వాత డమ్మీ కరెన్సీ నింపిన బ్యాగును ఇచ్చేవారు. అదే సమయంలో ముఠాలోని కొందరు నిజమైన పోలీసులు.. నకిలీ పోలీసులతో అక్కడికి చేరుకుని దాడి చేసేవారు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల వద్ద ఉన్న నగదును లాక్కొని పరారయ్యేవారు. ఇదే తరహాలో పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముళ్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బైరా కేశవరావు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.17.60 లక్షల నగదు, మూడు కార్లు, ఓ స్కూటీ, సెల్ ఫోన్లు, పోలీసు దుస్తులు, బేడీలు, డమ్మీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# కళ్లు చెదిరే ఆస్తులు..బంగారం, వెండి, నగదు

మొదటిపేజీ తరువాయి..

రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తిం చింది. విల్లా, ఇళ్లు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధి కారులు స్వాధీనం చేసుకున్నా రు. తెలంగాణతో పాటు కర్ణా టకలోనూ భీమ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్‌లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస్2 పెంట్‌హౌస్‌తో ఇల్లు, ఒక ప్లాట్, గచ్చిబౌలిలో ఒక ప్లాట్, మణికొండలో 500 గజాల 5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, 2 ఎకరాల వ్యవసాయ భూమి, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి,వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు తేల్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి చైర్పర్సన్‌గా అధ్యక్షత వహించారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య మెంబర్ సెక్రటరీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్, బోధన--అభ్యాస విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరీక్షల నిర్వహణ, పాఠ్యాంశాల అమలు, నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా పలు కీలక నిర్ణయాలను సమావేశంలో ఆమోదించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ నామినీలు గా ప్రొఫెసర్ అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్) , ప్రొఫెసర్ ఎం శ్రీలక్ష్మి (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్) , డాక్టర్ కె శ్రీదేవి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ వ్యవహరించారు.



ఈ సమావేశంలో అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, తదితర విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బంద్ విజవంతం

దేవరకొండ నీలగిరి వార్త

పెండింగ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా దేవరకొండ లోని కళాశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న పీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్య అందని ద్రాక్ష లా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిదాన్నారు, ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలను విద్యార్థుల నుండి వసులు చేసుకోవాలని హైకోర్టు తీర్పుని ఇచ్చిన స్పందించకపోవటం సిగ్గుచేటు అన్నారు తక్షణమే స్పందించి పెండింగ్ రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసి విద్యార్థుల ఉన్నత విద్య అభ్యసించే విదంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కుంటిగొర్ల మహేష్, లింగాల అఖిల్, బాను, శేఖర్, స్వప్న, రాధిక తదితరులున్నారు.



# దేవరకొండ చేనేత సహకార సంఘం ఎన్నికల సందడి: నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికల ప్రక్రియకు నాంది పడింది. గురువారం నుంచి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రారంభించారు. తొలి నామినేషన్ దాఖలుఎన్నికల అధికారి నామ భాస్కర్ ఆధ్వర్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో, చేరిపల్లి బాలరాజు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించి ఎన్నికల బరిలో నిలిచారు. ముఖ్యంగా, దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఈ నామినేషన్‌ను బలపరచడం గమనార్హం. బాలరాజుతో పాటు, పాలకవర్గ సభ్యత్వ స్థానాలకు పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్న మరో 9 మంది అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అభ్యర్థులకు అధికారుల సూచనలుఈ సందర్భంగా హ్యాండ్లూమ్ ఏడీవో హరీష్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నిర్ణీత గడువు లోపే నామినేషన్లు అందజేయాలి. చేనేత కార్మికులు, సంఘ సభ్యులు తమ ఓటు హక్కును, బాధ్యతను గుర్తించి ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా స్థానిక చేనేత వర్గాల్లో ఎన్నికల వేడి మొదలైంది.





# నారాయణ సింగ్ ను సన్మానించిన మలక్ పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని భారతదేశానికి ఉత్తమ పౌరులను అందించే గురువుతరమైనటువంటి ఉపాధ్యాయుడికే దక్కుతుందని మలకపేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహాన్ దంపతులు అన్నారు. దేవరకొండ మండలంలోని పడమటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే నేడు బుధవారం ఉద్యోగ విరమణ పొందుతున్న మాడెం నారాయణ సింగ్ ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరైనారు .ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన నారాయణ సింగ్ దంపతులను ఎస్. రాము చౌహాన్ దంపతులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ తండాల నుండి ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో కొనసాగాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# రైతుల సంక్షేమమే సర్కార్ ధ్యేయం అంగడిపేట లో పత్తి విత్తనాల పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

పీఏపల్లి మండలం, అంగడిపేట రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు ఉచిత పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొని రైతులకు ఉచిత పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుల సాగు వ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన ఉచిత పత్తి విత్తనాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రేవంతన్న సర్కార్ కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయం తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి రైతు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన



దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి అవసరమైన సూచనలు, సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెర్మటి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల, మాజీ సింగిల్ విండో చైర్మన్ తెరా సత్యం రెడ్డి, తేరా మణిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఓటు అవసరమే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ కార్యక్రమంపై అవగాహన సదస్సుదేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లిలో నిర్వహించిన 'ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ అవగాహన సదస్సు'లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు. సదస్సులోని ముఖ్యాం శాలు:బి ఎల్ ఎ ల బాధ్యత: ప్రతి ఓటును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లపై లు ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చాలని సూచించారు. యువతకు ప్రాధాన్యత: కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత పేర్లను నమోదు చేయడంతో పాటు, ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దాలని ఆదేశించారు. రాజ్యాంగ హక్కు: ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఓటు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అప్రమత్తత: అర్హులైన ఓట్లను తొలగించే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వలసదారులపై ప్రత్యేక దృష్టి: ఉపాధి, విద్యాభ్యాసం కోసం వలస వెళ్లిన ఓటర్ల వివరాలను గుర్తించి, వారి ఓటు తొలగిపోకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు .నాయకత్వంపై విశ్వాసం అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రతి బూతును తాను పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నాయిని జమున – మాధవరెడ్డి, పి ఏ సి ఎస్ ఛైర్మెన్ డాక్టర్. దూదిపాల వేణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ



మేకల శ్రీనివాస్ యాదవ్, కోలుముంతల్ పాహడ్ సర్పంచ్ రవి నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏకుల సురేష్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ విజయకుమార్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ

దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సునీత దంపతులను బుధవారం ఘనంగా శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ అధ్యక్షులు ఎన్ ఎన్ చారి, ప్రధాన కార్యదర్శి చోల్లేటి కుమారస్వామి లు మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళతో సమానమని వైద్యులు ప్రాణాలు పోసే దేవుళ్ళని అన్నారు. వైద్యుల దినోత్సవం రోజున వైద్యులను సన్మానించుకోవడం మన విధి అని తెలిపారు . ఇటీవల కాలంలో ఎందరో గుండె పోటుతో ఆసుపత్రికి వచ్చిన రోగులను చికిత్స అందించి ప్రాణాలు పోసిన డాక్టర్ విజయకుమార్ నిజంగా కలిగా దైవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూరి భీష్మాచారి , బొడ్డు పల్లి వెంకట ఆచారి, కృష్ణమాచారి, బొడ్డుపల్లి భీష్మాచారి, పోతులూరి చారి, వింజమూరి బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.



# శివన్నగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి


### మునుగోడు ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుంది

### రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఈఎల్వీ భాస్కర్

### యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు -- ప్రజల సుభిక్షం కోసం ప్రార్థన

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 2:**

మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన శివన్నగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద నిర్మితమవుతున్న శివన్నగూడెం రిజర్వాయర్ మునుగోడు నియోజకవర్గ భవిష్యత్తును మార్చే అత్యంత కీలక ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, మునుగోడు ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఫ్లోరోసిస్ సమస్యను కూడా గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,600 కోట్ల వ్యయంతో 11.99 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు 2015లో శంకుస్థాపన జరిగినప్పటికీ, ఇప్పటికీ పనులు నత్తనడకన సాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మునుగోడు ప్రజల ఎన్నో ఏళ్ల ఆశలను నెరవేర్చే ఈ ప్రాజెక్టును ఇకపై యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభిస్తుందని, భూగర్భ జలాలు మెరుగుపడటంతో రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత త్వరగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు భాస్కర్ తెలిపారు. అనంతరం భాస్కర్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు





వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు పొందాలని, సమాజంలో శాంతి, సామరస్యం, అభివృద్ధి నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, యువత అభ్యున్నతి, విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో మరింత సేవ చేసే శక్తి, దైవబలం ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎల్వీ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్‌తో పాటు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు భద్రతకు కూడిన సమగ్ర చట్టం చేయాలి

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 3**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో హమాలీలకు భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాల నీ డిమాండ్ చేశారు మద్దిరాల మండల కేంద్రంలో గురువారం హమాలీలకు భద్రతతో కూడిన చట్టం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది అమాలి కార్మికులు ఉన్నారని వీరికి ఎలాంటి సమగ్ర భద్రతతో కూడినటువంటి చట్టం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని అన్నారు అమాలి కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడుపుతున్నారని ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసిన శ్రమకు తగిన వేతనం అందడం లేదు అనారోగ్యాలకు గురవుతూ శ్వాసకోశ వ్యాధులు నడుము నొప్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు మిరియాల బుచ్చయ్య అమాలి యూనియన్ నాయకులు పోతారు సతీష్ భూతం సతీష్ పులిగుజ్జ వెంకన్న భూతం రమేష్ పోతున్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధన్గర్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో అన్న అక్క మెంటార్షిప్ -- ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ప్రారంభం

**కరీంనగర్ జూలై 02నీలగిరి వార్త**

కరీంనగర్‌లోని పీఎం శ్రీ ధన్గర్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అన్న అక్క మెంటార్షిప్--ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ టీచింగ్ ఇంటర్న్‌షిప్" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సార్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్సార్ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏఐ, కోడింగ్, పైథాన్, డిజిటల్ లెర్నింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ అందించనున్నారని చెప్పారు. జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ ఎం. మల్లారెడ్డి,ఎం.ఆంజనేయులు, జి. రాజేందర్‌లు మాట్లాడుతూ జిల్లాలోని 58 ప్రభుత్వ పాఠశాలల్లో 1180 మంది ఐదో సెమిస్టర్ విద్యార్థులు జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 30 గంటలపాటు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై బోధన అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ కేజీబీవీ ఇకపై 'యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్

### జిల్లా జీసీఓ కత్తుల అరుంధతి

### 6వ తరగతి నుంచే ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ


### ప్రవేశ పరీక్ష ద్వారానే సీట్ల భర్తీ:

### అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) పాఠశాల/కళాశాల ఈ విద్యాసంవత్సరం నుండి నూతనంగా "యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్" గా ఎంపికైనట్లు నల్గొండ జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కత్తుల అరుంధతి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీసీఓ కత్తుల అరుంధతి మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరం నుండి 6వ తరగతి ప్రవేశ పరీక్ష ద్వారా మాత్రమే అత్యంత పారదర్శకంగా, మెరిట్ ఆధారంగా విద్యార్థినుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఎంపికైన విద్యార్థినులకు 6వ తరగతి నుంచే ప్రత్యేకంగా ఐఐటీ ఫౌండేషన్ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థినులలో చిన్న వయస్సు నుంచే సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు అద్భుతంగా అభివృద్ధి చెందుతాయని ఆమె వివరించారు. ఐఐటీ (ఐఐటి) శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించిన జీసీఓ:దేశంలోనే అగ్రశ్రేణి ఇంజనీరింగ్ విద్యాసంస్థలైన ఐఐటీల ద్వారా లభించే డిగ్రీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్నత ఉద్యోగ సంస్థలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో అత్యంత విలువ ఉంటుంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, గోల్డ్‌మన్ సాక్స్, టాటా మరియు దేశ గర్వకారణమైన ఇస్రో వంటి ప్రతిష్టాత్మక అగ్రశ్రేణి కంపెనీలలో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. దేశంలోని అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులతో కలిసి చదువుకోవడం వల్ల భవిష్యత్తుకు ఉపయోగపడే బలమైన వృత్తిపరమైన (ప్రొఫెషనల్ ) నెట్‌వర్క్ ఏర్పడుతుంది. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, వినూత్న పరిశోధనలు, ప్రాక్టికల్ ఆవిష్కరణల ద్వారా విద్యార్థినులకు సంపూర్ణ విద్యా అనుభవం లభిస్తుంది. దేవరకొండ పరిసర ప్రాంతాల్లోని అర్హత గల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని గమనించి, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని నల్గొండ జిల్లా జీసీఓ కత్తుల అరుంధతి పిలుపునిచ్చారు.






# "రైతు భరోసా" వాగ్దానం నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు.

### మాజీ ఎంపీపీ బి.రాణిబాయి

**జయశంకర్ భూపాలపల్లి నీలగిరి వార్త**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన ప్రధాన హామీ "రైతు భరోసా" పథకాన్ని అమలు చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, మ్యానిఫెస్టో చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు కు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ తరపున పీసీసీ మహిళా మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీపీ బి.రాణిబాయి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు రు. 9వేల కోట్లు విడుదల చేసిన రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు లకు మహాదేవపూర్ మండల రైతుల పక్షాన మాజీ ఎంపీపీ బి.రాణిబాయి ధన్యవాదాలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అన్నదాతల పక్షానే నిలుస్తుందనీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందనీ, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'రైతు భరోసా' పథకాన్ని అమలులోకి తెచ్చి రాష్ట్రంలోని ప్రతి రైతు సగర్వంగా వ్యవసాయం చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిజ చర్యలు తీసుకున్నారనీ ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ విజయం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి రైతు గర్వించదగ్గ విషయం అని మాజీ ఎంపీపీ బి.రాణిబాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. రైతులే కాకుండా మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం, ఐటీ మంత్రి కట్టుబడి ఉన్నారనీ. భవిష్యత్తులో అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉందనీ ఆమె పేర్కొన్నారు.

# ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా రంజిత్

### - అధిష్ఠానం ఉత్తర్వులు జారీ.

### - ప్రజా సమస్యలపై చురుగ్గా ఉన్న రంజిత్ కుమార్‌కు పార్టీ పెద్ద పదవి కట్టబెట్టడంతో కార్యకర్తల్లో హర్షం.

### - ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తా" అని రంజిత్ కుమార్ స్పష్టం.

**నీలగిరి వార్త ములుగు ప్రతినిధి :**

ములుగు జిల్లా ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ కమిటీకి కొత్త నాయకత్వం లభించింది. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు కూరంకున్నత్ రంజిత్ కుమార్ ను ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియామకం వెలువడిన వెంటనే పట్టణంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రంజిత్ కుమార్ ఇంటికి చేరుకుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**యువ నాయకుడికి గుర్తింపు**

ప్రజా సమస్యలపై గత కొంతకాలంగా చురుగ్గా స్పందించి యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు రంజిత్ కుమార్. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలను, కష్టాన్ని గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యత అప్పగించడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఇది యువతకు పార్టీలో అవకాశాలు ఇస్తున్నదానికి నిదర్శనమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

**ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు**

నియామకం అనంతరం మీడియాతో మాట్లా డిన రంజిత్ కుమార్, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర మంత్రి సీతక్కకి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కి అలాగే టౌన్‌లోని సీనియర్ నాయకులు, ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు అని అన్నారు.

పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఆయన, ప్రతి కార్యకర్తను కలుపుకొని, వారం దరికీ అండగా నిలుస్తూ పార్టీని బలపరుస్తాను. ప్రజల వద్ద ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను. ముఖ్యంగా యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించి, టౌన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తాం" అని వెల్లడించారు.

**శ్రేణుల్లో నమ్మకం**

రంజిత్ కుమార్ నాయకత్వంలో ఏటూరునాగారం టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ



కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ఇది దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు..

### ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్

**నీలగిరి వార్త గోదావరిఖని:**

జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్‌గురువాంవోల్ ,ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని,అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని రామగుండం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వరరావు జన్మదిన వేడుకలు..

### ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ..

**మియాపూర్ నీలగిరి వార్త .**

మియాపూర్ డివిజన్ కి అబ్బూరి శివపూర్ణ పరమేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి కలిసి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.అభిమానులు మధ్య భారీగా టపాసులు కాల్చి, స్వీట్స్, హాట్స్ పంపిణి చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు సుబ్బారావు, బాషా, హారి ప్రసాద్,ప్రసాద్, శేఖర్ నాయుడు, కర్ర మూర్తి, సురేంద్ర, రవి,రాంబాబు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, శ్రీను చౌదరి, పెద్దబాబు, కమలాకర్ రెడ్డి, తులసి, నాని, పవన్ రెడ్డి, బాలు, రాజేష్ , వరుణ్, వీరేంద్ర, గురువులు, నరసింహ, రాము, రాజశేఖర్, నరేష్, డాక్టర్ సుబ్బు, పవన్, రాజు పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం. సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నాకుటుంబం మరియు మా సోదరుడు అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వర రావు కుటుంబం ఎంతో సంతోషంగా, అభిమానం గా, కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆనందంగా వుంటున్నాము. అలాంటి మా సోదరుడు కల కాలం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. మాది రక్త సంబంధం కాకపోయినా మా సంబంధం అంతకంటే ఎక్కువే అని ఆయన తెలిపారు.



## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత షూస్, నోట్‌బుక్స్ ల పంపిణీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ పరిధిలోని స్టాలిన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా షూస్, నోట్‌బుక్స్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, దోమల నివారణ, ఉచిత వైద్య శిబిరాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శ్రీరాములు, శ్రీహరి, శేర్లింగంపల్లి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, శోభారాణి, ఎం పీ పీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్లయ్య, టి. నాగేశ్వర్, తిరుపతమ్మ, సుష్మిత, ఎ ఎ పి సి చైర్మన్ భాగ్యమ్మ, మోహన్, సాయిగాడ్, శ్రీను, రామ్ రెడ్డి, టి. ప్రదీప్, శ్రీశైలం, శేఖర్, హనుమంతు, తరుణ్, నవీన్, పీ. శ్రీను, రాజు, లావణ్య, అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు , అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది" అనే సంకల్పంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనుందని నిర్వాహకులు తెలిపారు.




## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 2 :**

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, రూరల్ వాటర్ సప్లై అధికారులతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు.బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, సీసీ రోడ్లు, డ్రైన్లు, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్ ఎచ్జి భవనాలు, స్కూల్ ప్రహరీ గోడలు తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలే మా ప్రభుత్వానికి ప్రాధాన్యం,అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశం లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ , రూరల్ వాటర్ సప్లై (ఇంట్రా ఎ గ్రిడ్ ) అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య స్కూల్ పుస్తకాల దందాపై విద్యార్థి, ప్రజా సంఘాల నిరసన






### - ప్రిన్సిపాల్ కార్యాలయం సీజ్

**తాండూరు, జూన్ 2**

: ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, పాఠ్యపుస్తకాలను ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై విద్యార్థి, ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి .ఈ అక్రమాలపై అందిన ఫిర్యాదుల మేరకు స్పందించిన ఎంఈఓ స్కూల్ ప్రిన్సిపల్ కార్యాలయాన్ని సీజ్ చేసి, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పట్టణంలోని పాతకుంట శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాల విక్రయాల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు విద్యార్థి, ప్రజా సంఘాలకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐటీయూ , కేవీపీఎస్ , పీడీఎస్‌యూ , టీఎస్ఎమ్మెచ్‌పీఎస్ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు పాఠశాలకు చేరుకుని ఆరా తీశారు.? ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పుస్తకాలను ఎంఆర్‌పీ కంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారని తెలడంతో ఆందోళన చేపట్టారు. స్కూల్ అకౌంటెంట్ బాలవర్ధన్ రెడ్డి తన వ్యక్తిగత ఫోన్ పే నంబర్‌కు డబ్బులు పంపాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. డబ్బులు తీసుకున్నాక, వారం రోజుల తర్వాత పుస్తకాలు ఇస్తామని సాకులు చెబుతూ మోసగిస్తున్నారని తేలింది. అక్రమ విక్రయాలను బయటకు తెలియకుండా రాత్రివేళల్లో డోర్ డెలివరీ చేస్తున్నారు. కుల వివక్ష చూపిన్న అకౌంటెంట్ బాలవర్ధన్ రెడ్డిపై ఆరోపణలు రావడంతో, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశాయి. ? ఈ వ్యవహారాన్ని వెంటనే ఎంఈఓ ఇందుప్రియ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె స్పందించి పాఠశాలను సందర్శించారు. విచారణ అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ ఆఫీసును సీజ్ చేసి, కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ తాండూరులో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఇతర ప్రైవేటు పాఠశాలలు, బుక్ స్టాల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎమ్మెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహాబ్, సీఐటీయూ



జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, తాండూరు ఇంచార్జ్ మొహమ్మద్ సాధిఖ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే. చంద్రయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా మహిళా డాక్టర్ లకి ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం..





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

డాక్టర్స్ డే సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మహిళా డాక్టర్స్ ని గౌరవించడం, వారి విశిష్ట సేవలకు గాను సన్మానం చేయడం ఒక పౌరుడు గా ఒక సామాజిక భాధ్యతగా భావించే ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ దోనేపూడి రమాదేవి తో కలిసి ప్రముఖ డాక్టర్ భార్గవి చౌదరి ఆరెకపూడి ని గౌరవించుకోవడం, సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉంది,అలాగే మరొక ప్రముఖ డాక్టర్ మొవ్వ రమ్య శ్రీ ని కలిసి గౌరవించుకోవడం, సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఇరువురి డాక్టర్స్ ని శ్రీమతి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రముఖ డాక్టర్స్ ని సన్మానించుకోవడం మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను అని, కనిపించని దేవుడిని ఎలా పూజిస్తామో, కనిపించే దేవుడు రూపమే ఈ డాక్టర్స్ అని కొనియాడారు, వీరు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారిని గౌరవించుకోవడం, వారికి వృత్తిపట్ల మరింత సంతోషాన్ని కలిగిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోనేపూడి రమాదేవి, ఏం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీకాంత్, కమలాకర్ రెడ్డి, చిన్న, పెదబాబు, రవి, తులసి, రాజేష్ తదితరులు పాల్గొని డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి







### టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల నూతన అధ్యక్షుడిగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడికీ కృతజ్ఞతలు తెలిపిన రావుగారి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల నూతన అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .గురువారం కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.నవాబ్ పేట్ మండల నూతన అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపైన నమ్మకం తో మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలని తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహించి నవాబ్ పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.పార్టీ సిద్ధాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.సీనియర్ నాయకులకు గౌరవిస్తూ, యువతకు ప్రాధాన్యమిస్తూ అంతర్గత వివాదాలకు తావు లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి మార్గ నిర్దేశకుడిగా పనిచేస్తానని పేర్కొన్నారు.

**టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.**

తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, నవాబ్ పేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ ,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాల్వంత్ రెడ్డిలతో కలిసి నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మండల అధ్యక్షుడిగా నియమించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దారాసింగ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ఎల్లకొండ మాజీ ఉప ప్రకాష్, ప్రభాకర్,రంగారెడ్డి,దేవయ్య, రవీందర్ రెడ్డి, యాదవ్ ెం డ్డి , వ ా ణి ి క ్య ం , ో వి ,



గోపాల్,జంగయ్య,రాజేందర్, బాలరాజ్, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఐ. పంగిడిలో 'వికసిత్ భారత్- విబిజి - రామ్ జీ' కార్యక్రమం ప్రారంభం





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, శ్రామికుల సంక్షేమం మరియు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ -- గ్రామీణ్ (విబిజి - రామ్ జీ)" కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం కొవ్వూరు మండలం ఐ. పంగిడిలో ప్రారంభించారు. గ్రామంలోని కోనేరు చెరువు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ భారతదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఈ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనను మెరుగుపరచడం, పేద మరియు కార్మిక కుటుంబాల జీవనోపాధిని పటిష్టం చేయడం, మరియు మౌలిక వసతులను కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలని ఆయన వివరించారు. స్థానిక శ్రామికులకు మరింత స్థిరమైన ఉపాధి లభించేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ మాట్లాడుతూ, ఉపాధి కూలీల శ్రమతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి కేంద్రం నుంచి మరింత ఆర్థిక సహకారం అందేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో నేరుగా ముచ్చటించి, క్షేత్రస్థాయిలో ఉన్న సాధ్యాసాధ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల సమస్యలను సావధానంగా విన్న ఆయన, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతి ప్రయోజనం అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ పథకం ద్వారా కొవ్వూరు మండలంలో 4,572 కుటుంబాలకు చెందిన 6,676 మంది జాబ్ కార్డు కలిగిన కూలీలకు లబ్ధి చేకూరనుంది. గతంలో ఉన్న 125 పనిదినాలను కొనసాగిస్తూ, సగటు రోజువారీ వేతనాన్ని రూ. 307 నుంచి రూ. 312కు పెంచడం ద్వారా కూలీలకు ఆర్థిక భరోసా కలుగుతుంది. దీనితో పాటు పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించడం, 15 రోజుల్లోనే వేతనాలు అందజేయడం వంటి నిబంధనలతో ఈ పథకం పారదర్శకంగా అమలు కానుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయుడు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ జేవీ రమణ, ,టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షులు బేతిన నారాయణ, సూరపనేని చిన్ని, కూటమి నాయకులు చౌటపల్లి శివ, కోమటి కృష్ణంరాజు, మేకల శ్రీనివాస్, పొట్రు కృష్ణ మనోజ్ఞ, బోడపాటి ముత్యాలరావు, పెరుగు పోతురాజు, జొన్న బాలకృష్ణ, బొల్లా నాగేంద్రకార్యకర్తలు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు కూటమి నాయకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం రాబోయే ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి:తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఇడుగుల రామకృష్ణఆధ్వర్యంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ లిలిశెట్టిపల్లి శివ నాగరాజు చాగల్లు మండల ఇంచార్జ్ బూసి సురేంద్రనాథ్ బెనర్జీహాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు ఎలుగుబంటి బాలకృష్ణ, తిరుమలశెట్టి కృష్ణ, కలిశెట్టి సన్యాసినాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క వెంకటేశ్వరరావు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మళ్లీపూడి రాజేష్ మండల ప్రధాన కార్యదర్శి గోకవరపు జితేందర్ రవి కార్యదర్శి పెన్నాడ నరసింహమూర్తియువ మోర్చా మండల అధ్యక్షులు ప్రగడ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఖిలాని వెంకటరమణ ఓబీసీ కార్యదర్శులు మళ్ళీ మొగ్గలు సత్యనారాయణ, పెంట ప్రభాకర్ రావునామ రంగనాయకులుతదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్త్రీ నిధి లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయంతో పనిచేయాలి -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా నీలగిరి వార్త**

స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు సకాలంలో రుణాలు అందించి, ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, జిల్లా స్త్రీ నిధి రివ్యూ కమిటీ (SNRC) చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి రివ్యూ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్--జూన్) వరకు స్త్రీ నిధి పనితీరు, రుణాల పంపిణీ, ఓవర్‌డ్యూ బకాయిల వసూళ్లు, మన స్త్రీ నిధి యాప్ వినియోగం, శాఖల సమన్వయం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవి కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో క్రెడిట్ ప్లాన్ పురోగతి, రుణాల పంపిణీ, బకాయిల రికవరీ, యాప్ వినియోగం, మండలాల వారీ పనితీరు, లక్ష్యాల సాధనకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. 2026--27 సంవత్సరానికి రూ. 114.60 కోట్ల క్రెడిట్ ప్లాన్ లక్ష్యానికి గాను జూన్ 30 నాటికి రూ. 16.47 కోట్ల రుణాలు మంజూరు చేసి 14.38 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు అధికారులు తెలిపారు. అలాగే రూ. 25.66 కోట్ల ఓవర్‌డ్యూ బకా యిలలో 41.19 శాతం రికవరీ నమోదైనట్లు వెల్లడించారు. జిల్లాలోని 9,663 స్వయం సహాయక సంఘాల్లో కేవలం 2,253 సంఘాలు మాత్రమే మన స్త్రీ నిధి యాప్‌ను వినియోగిస్తున్నాయని కలెక్టర్ పేర్కొంటూ, మిగిలిన సంఘాల సభ్యులందరికీ యాప్ డౌన్‌లోడ్ చేయించి డిజిటల్ రీపేమెంట్లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఓవర్‌డ్యూ రికవరీని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని గ్రామ సంఘాలు (VO\T), మండలాల వారీగా లక్ష్యాలు నిర్దేశించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పురోగతిని సమీక్షించి, నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, సహకార, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు గ్రామ సంఘాలు, మహిళా సంఘాల సమావేశాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన సభ్యులకు జీవనోపాధి అవకాశాలు, శిక్షణలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా వివిధ శాఖల ఉద్యోగుల్లో స్త్రీ నిధి ఓవర్‌డ్యూ బకాయిలు ఉన్న వారిని గుర్తించి, సంబంధిత శాఖాధిపతుల ద్వారా శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో DRDO పి. దామోదర్, అదనపు DRDO విజయలక్ష్మి, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ కిరణ్, జోనల్ మేనేజర్ రవి కుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, SERP, వీజూహీూ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ




# జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించేలా కృషి చేయాలి న్యాయమూర్తులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బార్ అసోసియేషన్ హాల్‌లో జూలై 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సంస్థ చైర్‌పర్సన్ మరియు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. నాగలక్ష్మి ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులతో జరిగిన సమావేశంలో న్యాయమూర్తులు మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులను అత్యధిక సంఖ్యలో పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఏలూరు గోపాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ టి. చిట్టిబాబుతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టు హాల్‌లో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులు, లోక్ అదాలత్ ద్వారా పరిష్కారానికి గుర్తించిన కేసుల వివరాలను న్యాయమూర్తులు అడిగి తెలుసుకున్నారు. కోర్టుల్లో పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించేందుకు రాజీ మార్గంలో గరిష్ట కేసులు పరిష్కరించేలా పోలీసు యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కొవ్వూరు, దేవరపల్లి, తాళ్లపూడి, గోపాలపురం తదితర ప్రాంతాలకు చెందిన సి.ఐలు, ఎస్.ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి -- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**నీలగిరి వార్త ,గోదావరిఖని:**

గోదావరిఖనిలోని ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బీఎల్‌వోలు , బీఎల్‌ఏలు , కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి పూర్తి సహకారం తీసుకోవాలని, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృత పర్యటన....

**అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, పీఏసీఎస్ కేంద్రం, ఆర్డీఓ కార్యాలయాల తనిఖీ.**

**గర్భిణులు, చిన్నారుల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి నీలగిరి వార్త ,**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను, విద్యా సంస్థలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, సంక్షేమ పథకాల అమలు, రైతులకు అందుతున్న సేవలు, రెవెన్యూ వ్యవహారాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణీ చేశారు. ముందుగా కాటారం మండలం అంకుశాపూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, పోషణ, విద్యా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బాలింతలకు, చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

**పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ**

అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

**పీఏసీఎస్ కేంద్రంలో రైతులతో ముఖాముఖి:**

తదుపరి కాటారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, యూరియా బుకింగ్ వివరాలు, ఎరువుల నిల్వలు, స్టాక్ నిర్వహణపై వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి యూరియా బుకింగ్ ప్రక్రియ సక్రమంగా సాగుతోందా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన కలెక్టర్ కాటారం సబ్ డివిజన్ పరిధిలోని బల్క్ ల్యాండ్ సమస్యలు, సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ఆర్డీఓ రవీందర్, వ్యవసాయ అధికారి బాబురావు, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సీడీపీఓ రాధిక, తహసీల్దార్ నాగరాజ్, ఎంపీడీవో బాబు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లైంగిక దాడుల బాధితులకు.

### సకాలంలో న్యాయం అందించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

లైంగిక దాడులకు గురైన మహిళలు, చిన్నారులకు చట్టబద్ధమైన రక్షణతో పాటు వైద్య, న్యాయ, మానసిక పరామర్శ, పునరావాస సేవలను సకాలంలో అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను మరింత సమర్ధవంతంగా కొనసాగించడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బాధితుల గౌరవం, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కేసును సున్నితంగా విచారించాలని సూచించారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాసం వరకు ప్రతి దశలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ముఖ్యంగా పోక్సో (గాజుగా) చట్టం కింద నమోదయ్యే కేసుల్లో నిర్దేశిత గడువులో దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలు, మానసిక పరామర్శ, న్యాయ సహాయం ఒకే వేదికపై అందేలా భరోసా కేంద్రం ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సీపీ ఎన్. శ్వేత తెలిపారు.






## వరంగల్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతా రెడ్డి ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ను గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కలెక్టర్ కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్ధవంతమైన అమలుపై విస్తృతంగా చర్చించారు.పోలీసు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరాన్ని ఇరువురు అధికారులు ప్రస్తావించారు.అదే విధంగా రానున్న పండుగలు, ప్రత్యేక ప్రభుత్వ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ముందస్తు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో సుస్థిర పరిపాలన అందించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.



## జగన్నాథ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ జూలై 02 నీలగిరి వార్త**

కరీంనగర్ నగరంలో జూలై 16న నిర్వహించనున్న జగన్నాథ రథయాత్ర పోస్టర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రథయాత్ర నగరంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే విశిష్ట కార్యక్రమమని అన్నారు. మహాశక్తి టెంపుల్ వద్ద మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమయ్యే రథయాత్ర వైశ్య భవన్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రత్యేక పూజలు, భజనలు, కీర్తనలతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని 66 డివిజన్ల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాలని మేయర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నరహరి ప్రభుజీ, కన్న కృష్ణ, డాక్టర్ ఎల్. రాజభాస్కర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ వరంగల్ పోతన వారి ఆధ్వర్యంలో.

### లయన్స్ జిల్లా అడ్వైజర్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ సమక్షంలో.

### డాక్టర్ బేతి కవిత, డాక్టర్ బొమ్మ భాస్కర్, డాక్టర్ బొమ్మ రవి లను ఘనంగా సత్కరించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ వరంగల్ పోతన వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులందరూ లయన్స్ జిల్లా అడ్వైజర్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ సమక్షమున డాక్టర్స్ డే ను పురస్కరించుకొని డాక్టర్ బేతి కవిత, డాక్టర్ బొమ్మ భాస్కర్, డాక్టర్ బొమ్మ రవి ల ను గౌరవపూర్వకంగా ఘనంగా సత్కరించి వారి సేవలు సదా అందరికీ ఉపయోగపడడానికి ఉచిత వైద్య సేవల మీద ప్రజలకు ప్రత్యేకమైన రోజులను సమయాన్ని కేటాయించి మీ సమయాన్ని సేవలను అందరికీ అందేలా కృషి చేయాలని అందరితో సత్సంబంధాలను కలిగి ఉండాలని కోరినారు. ఈ సన్మాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పోతన అధ్యక్షులు లయన్ శ్రీకర్ అడ్వకేటు, లయన్ ఐలయ్య, లయన్ వేణు, లయన్ చిలుకూరి కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.




## వర్ధన్నపేటలో డాక్టర్ దగ్గర కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.

### కాంగ్రెస్ కండువకప్పి పార్టీలో ఆహ్వానించిన.

### వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు, 10వ వార్డులకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు గ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.



## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామ సర్పంచ్ కరుజుగుత్తా రమ గోపాల్ నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.



## ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలి.

### ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

### సి, డి వ్యర్థాల సేకరణకు స్థలాన్ని వెంటనే గుర్తించాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ ను మరింత సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నిర్వహణను పటిష్ఠంగా కొనసాగించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో బయోమైనింగ్ ప్రక్రియ పురోగతి, బయోమిథనైజేషన్ ప్లాంట్ల నిర్వహణ, వాటి పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పారిశుధ్య సేవల కోసం కొనుగోలు చేసిన వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రతి వాహనానికి శాస్త్రీయంగా రూట్ మ్యాప్ రూపొందించి, ఎక్కడైనా చెత్త సేకరణ జరగని ప్రాంతాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ( ఎఫ్ ఎస్ టి పి ) నిర్వహణపై సమీక్షిస్తూ, 150 కేఎల్‌డీ సామర్థ్యంతో ఉన్న ప్లాంట్‌లో స్లడ్జింగ్, డీ-స్లడ్జింగ్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ( ఎంఆర్ఎఫ్ ) ప్లాంట్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.నగరంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్లాంట్లను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, వాటి సుకరణ కోసం నగరంలో నాలుగు స్థలాలను తక్షణమే గుర్తించాలని ఇన్‌చార్జి సిటీ ప్లానర్‌ను కమిషనర్ ఆదేశించారు.ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేసి నగర పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి.

### క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలోని వడ్డేపల్లి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం వడ్డేపల్లి బండ్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, చేపడుతున్న నిర్మాణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా, నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా చేపట్టాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా పనులను వేగవంతం చేయడంతో పాటు, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును చర్చలకు పిలిచి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ని.వ గంగాధర మండలం జూలై 2, నీలగిరి వార్త**

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును అరెస్టు చేయడానని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పత్రిక ప్రకటనలో గురువారం తెలిపారు. ప్రభుత్వ అవినీతికి పరాకాష్టని చర్చకు రమ్మని పిలిచి, పోలీసుల మాటున దాక్కున్న చేవలేని కాంగ్రెస్ దద్దమ్మలు! కాంగ్రెస్ నాయకులు ని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని ఎండగట్టడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు చర్చలకు వస్తే చేతకాని చేవలేని దద్దమ్మ లెక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి అవినీతికి నిదర్శనం అని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు మా మాజీ మంత్రి హరీష్ రావు ఫోన్ చేసినా ఎత్తకుండా పిరికిపందల లెక్క చర్చలు జరగకుండా పోలీసులను ఉసిగొలిపి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును అరెస్టు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికి తనానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావులతో దమ్ముంటే చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు..

# నగరానికి నిరంతర తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి -- నీటి నాణ్యత, నిల్వలపై సమీక్ష.

## ధర్మసాగర్ రిజర్వాయర్‌ను పరిశీలించిన. బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ నగరానికి తాగునీటిని అందిస్తున్న ప్రధాన జలవనరైన ధర్మసాగర్ రిజర్వాయర్ను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా రిజర్వాయర్‌లో ఉన్న ప్రస్తుత నీటి నిల్వలు, నగరానికి జరుగుతున్న తాగునీటి సరఫరా విధానం, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత, పంపింగ్ వ్యవస్థ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.నగర ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ, అవసరమైన శుద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు.రిజర్వాయర్‌లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణను శాస్త్రీయంగా చేపట్టాలని తెలిపారు. తాగునీటి సరఫరా వ్యవస్థలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పంపింగ్ స్టేషన్లు, పైప్‌లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన అనంతరం, తాగునీటి నిర్వహణలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ టి. వెంకన్న ఆదేశించారు.అంతకు ముందు



కొనసాగుతున్న చెత్త సేకరణ తీరును సిబ్బంది తో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్, కే యు సి ఫిల్టర్ బెడ్, దేశాయి పేట లోని ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ లలో సందర్శించి నీటి సరఫరా తీరు తో పాటు కొనసాగుతున్న నీటి నాణ్యత పరీక్షలను కమిషనర్ ప్రత్యక్షం గా పరిశీలించారు.ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రవికుమార్,మాధవి లత సంజయ్ కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రంగారావు రాజ్‌కుమార్ సారంగం,సంతోష్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ హరికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నగరం ముంపు కు గురికాకుండా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు.

## బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

## శుబ్ కన్సల్టెంట్ ప్రతినిధులతో డి పి ఆర్ రూపకల్పన అంశాల పై దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరం ముంపు కు గురికాకుండా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు అవశ్యం అని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అభిప్రాయపడ్డారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో శుబ్ కన్సల్టెంట్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమావేశం లో కమిషనర్ పాల్గొని సమీక్షించారు.ఈ సందర్భం గా కన్సల్టెంట్ ప్రతినిధులు నగరం లో స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు కు ఇప్పటివరకు చేపట్టిన సర్వే సంబంధ అంశాలను కమిషనర్ కు తెర పై ప్రదర్శిస్తూ వివరించారు. ఇందులో భాగం గా నగరం లోని జలవనరుల సమాచారం తో పాటు బొంది వాగు వడ్డేపల్లి చెరువు సంబంధ సమాచారం బాటిల్ నెక్ ఉన్న ప్రాంతాలు అక్కడ చేపట్టాల్సిన చర్య ల తో పాటు స్ట్రాం వాటర్ డ్రైన్ ఏర్పాటు నేపథ్యం లో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల సమాచారం పరిహారం చెల్లింపులు వివిధ ప్రాంతాలలో డ్రైన్ ఏర్పాటు కు ఇరుకుగా ఉన్న ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలను వివరించారు.ఈ సమావేశం లో సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్ కుమార్, కన్సల్టెంట్ ప్రతినిధులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఇంచార్జి అహ్మద్ నసిర్, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మీ మంత్రి కాంపు కార్యాలయంలో.

## బి ఎల్ ఓ ల సమావేశంలో పాల్గొన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం వరంగల్ ప్రక్రియలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీలో గల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పార్లమెంట్ ఇంచార్జ్ అహ్మద్ నసిర్ పాల్గొన్నారు.అనంతరం ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ పి ఎల్ వో అభ్యర్థులు ఇంటింటా తిరుగుతూ ఓటర్ల జాబితాను పరిశీలించాలని తెలిపారు.ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ లు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచే ఓటు హక్కును పరిరక్షించే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్,మాజీ కార్పొరేటర్లు ఓని భాస్కర్, జారతి రమేష్, సోమిశెట్టి ప్రవీణ్, వాస్కుల బాబు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు డివిజన్ ఎస్ఐఆర్ ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.

## హనుమకొండ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో,

## నెంబర్ ప్లేట్ లేని వాహనలా తనిఖీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, శ్రీయుత టి .సత్యనారాయణ ,ఏసీపీ, హనుమకొండ ట్రాఫిక్ ఆధ్వర్యంలో హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు గురువారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ తనిఖీలలో హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 20 వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరుగుతుంది.నగర పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధం. ఇకపై కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. నెంబర్ ప్లేట్ లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, ఆయా వాహనాలను సీజ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరుగుతుంది.అందువల్ల నగరంలోని వాహనదారులందరూ తమ వాహనాలకు నిబంధనలకు అనుగుణమైన నెంబర్ ప్లేట్లను తప్పనిసరిగా అమర్చుకొని, ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసు శాఖకు సహకరించవలసిందిగా హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు .







# దామెర మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన. సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. దామర మండలం దుర్గంపేట, ఊరుగొండ, పసరగోండ, దమ్మన్నపేట, ఒగ్లాపూర్, ల్యాదేళ్ల, దామెర, కొగిల్వాయి గ్రామాలలో దాదాపు 1కోటి 26 లక్షల 50వేల రూపాయల వివుల గల సిసి రోడ్, సైడ్ డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. దామర మండలం రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తుందని అన్నారు. పరకాల మహిళా డైరీ, వి హబ్ రెండు ప్రధాన కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూనే, మరోవైపు ఆర్టీసీ సంస్థకు సైతం మంచి ఆర్థిక బలాన్ని చేకూరుస్తోంది అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో



అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు,గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం,అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# సవాల్ విసిరి తోక ముడిచిన జూపల్లి..!

## చర్చకు రమ్మని పిలిచి చివరికి పోలీసులతో అడ్డుకోవడం ఎందుకు..

## విద్యాశాఖలో స్కామ్ జరగకపోతే, అప్పుల లెక్కలు సరిగ్గా ఉంటే చర్చకు రావడానికి భయం ఎందుకు..?

**అన్నపురెడ్డిపల్లి, జులై 2, నిలగిరి వార్త న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండించిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్,మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు స్వీకరించారని తాటి వెంకటేశ్వర్లు తెలిపారు,చర్చ కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ శాలువా సిద్ధం చేసి ఎదురుచూస్తుండగా, చివరి నిమిషంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వేదికను గన్‌పార్క్‌కు మార్చడం ఆశ్చర్యకరమని అన్నారు,గన్‌పార్క్‌కు బయలుదేరిన హరీష్ రావుని , బీఆర్ఎస్ నాయకులను తెలంగాణ భవన్ వెలుపలే భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకొని, తోపులాటల మధ్య హరీష్ రావుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి, పోలీసుల ద్వారానే పాలన సాగిస్తోందని ఆయన విమర్శించారు,ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆరోపించారు,ఒకవైపు చర్చకు సిద్ధమని ప్రకటించి, మరోవైపు చర్చకు వస్తున్న ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు,అవినీతి జరగకపోతే,చర్చలకు సిద్ధంగా ఉన్న హరీష్ రావుని మంత్రులకు ఫోన్ చేసినా స్పందించకుండా, చర్చలు జరగకుండా పోలీసులను ఉపయోగించి అరెస్టు చేయించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందన్నారు,ప్రజల ముందు నిజాలు వెలుగులోకి రాకుండా అడ్డుకోవాలని ఎంత ప్రయత్నించినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని,ప్రజలు అన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన



గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు

# ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలి







### కుత్బుల్లాపూర్ లో భారీ ర్యాలీ..
### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్.

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వి.బి.జి. రాంజీ బిల్లును రద్దు చేయాలనీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలనీ కోరుతూ షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వి. బి. జి రాంజీ బిల్లును రద్దు చేయాలని. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్. జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వి.బి.జి. రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది మంది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచడంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో వి.బి.జి. రాంజీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. పేదలు, వ్యవసాయ కార్మికులు, చిన్న రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి కార్మిక ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే వి.బి.జి రాంజీ. బిల్లును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు. కే శీను కనకయ్య. కరుణాకర్ వీరేష్,యాదవరెడ్డి ఆంజనేయులు తిమ్మప్ప మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా నగర్ డివిజన్ రాజీ రెడ్డి నగర్‌లో ప్రజా సమస్యలను పరిశీలించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీ మన్నె రాజు గురువారం సాయిబాబా నగర్ డివిజన్ పరిధిలోని రాజీ రెడ్డి నగర్ ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి , శ్యామ్ , గోపాల్ ముదిరాజ్, సత్తిరెడ్డి, మహిళా నాయకులు జ్యోతి రెడ్డి , కృష్ణిక్ బేగం , ఇతర మహిళా సోదరీమణులు, ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తాండూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**- తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి**

తాండూరు, జూన్ 2 : తాండూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తాండూరు మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని 7 వ వార్డులో రూ. 5 కోట్లతో డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్, వార్డు కౌన్సిలర్ ఇర్షాద్, టౌన్ ప్రెసిడెంట్ బాతుల నాగు ,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

. గురువారము జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయం, ఉద్యానవన శాఖ, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు లభించే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సాగు విధానాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, కొనుగోలు విధానం వంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, వారికి సాంకేతిక సలహాలు, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని చెప్పారు.రైతు ఆయిల్ ఫార్మ్ క్షేత్ర సందర్శన మరియు ఆయిల్ ఫార్మ్ కంపెని సందర్శన చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని, సాగు విస్తీర్ణం పెంచేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, ఆయిల్ పామ్ సాగులో విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతర రైతులకు పరిచయం చేసే కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రిని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్ ,ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్, సంబంధిత శాఖల అధికారులు, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలి
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ .

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారము మోమిన్పేట్ మండలం 75 వార్డులో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ఇంటింటి సర్వే తీరును క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు. ఎన్ని ఫారాలు ఇచ్చారు, కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, కుటుంబ సభ్యులు ఒకే పి ఎస్ లో ఉన్నారా, కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్ఓ ప్రతి ఇంటికి తిరిగి అందించాలని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉర్దూ మాట్లాడే ప్రజలు ఉన్న చోట ఉర్దూ ఫారాలు వారికీ అందజేయాలని ,ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ఓ లదేనని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సంబంధించిన వంటకాలను పరిశీలించారు. కిచెన్ షెడ్, ఆహార పదార్థాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తరగతిలో బోధన విధానాన్ని, హాజరు శాతాన్ని పరిశీలించారు. మోమిన్ పేట్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్యాధికారులు చిత్తశుద్ధితో పనిచేయలన్నారు. ఆసుపత్రిలో కావలసిన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆసుపత్రికి వచ్చిన రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఇన్ పేషెంట్ వార్డు, వార్డు గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మున్నిరుద్దిన్, సివిల్ సర్జన్ బుచ్చి బాబు ,ఎం పి డి ఓ రాజ మల్లయ్య, సర్పంచు సర్పంచ్ సంధ్య, సుభాష్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ గోవర్ధన్ గౌడ్, సురేష్, బి ఎల్ ఓ లు, పాఠశాల ప్రదానోపద్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో రుద్ర ఫర్నిషింగ్స్ ఘనంగా ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త:**

హయత్ నగర్ పట్టణ కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారి పక్కన రాఘవేంద్ర హోటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర ఫర్నిషింగ్స్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు సంతోష్ రెడ్డి తమ కుటుంబ సభ్యులు కస్టమర్లతో కలిసి ఈ దుకాణాన్ని ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద నాణ్యతతో కూడిన నాణ్యమైన కార్టూన్స్ బ్లైన్స్, వాల్ పేపర్స్ వంటి వస్తువులు అందుబాటు ధరలో మావద్ద లభిస్తాయని తెలిపారు. హయత్ నగర్ లో మా యొక్క స్టోర్ ను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో పాండురంగారెడ్డి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.






# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కమిటీ కార్యదర్శిగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి

### అగ్ర నేతలకు కృతజ్ఞతలు ..
### ప్రజా సేవకు అంకితమవుతానని వెల్లడి.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయనకు పార్టీ పట్ల ఉన్న అంకితభావం, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించిందని పేర్కొన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ ప్రదేశ్ కాగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లానర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్‌లకు విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సిద్ధాంతాల ప్రచారం కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.



# ఎల్లారెడ్డి మండలం శబ్దల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటన







## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి మండలం శబ్దల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ నాణ్యత, బిల్లుల చెల్లింపుల పరిస్థితిపై ఆరా తీశారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చూడడమే ఇటువంటి పర్యటనల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, తహసీల్దార్, ఎంపీడీఓ, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాటుసారా దందాపై ఎక్సైజ్ దాడులు..!!

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 2 :**

రామగుండం పరిధిలో అక్రమంగా నాటుసారా విక్రయాలు నిర్వహిస్తున్న బొడ్డుపల్లి చందు అనే వ్యక్తి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాటుసారా తయారీ, విక్రయం, నిల్వ, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు శ్రీనివాస్, స్వప్న, మమత పాల్గొన్నారు.



# మూడు సంవత్సరాలు దాటిన పిఆర్సి లేదా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ జనపాలవెంకటయ్య



గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పిఆర్సి మూడు సంవత్సరములు దాటి నాలుగో సంవత్సరంలో అడుగుపెట్టిన పిఆర్సి ప్రభుత్వం ప్రకటించడం లేదు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించి ఉద్యోగులకు అండగా నిలవాలి. ఆరు నెలల్లో పిఆర్సి ప్రకటిస్తామని ఉద్యోగులకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఉద్యోగులను మనశ్శాంతి లేకుండా చేస్తుంది. అటు బకాయిలను ఏక మొత్తంలో కాకుండా విడతలుగా ఇస్తూ రిటైర్డ్ ఉద్యోగులను మనస్థాపానికి గురిచేస్తుంది . బకాయిలు ఒకేసారి రాకపోవడం వలన ఉద్యోగులను ఎలాంటి అప్పులు కానీ ఇతర కార్యక్రమాలు కానీ తీర్చుకోకుండా చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సీరియల్ నెంబర్ ప్రకారం ఏక మొత్తంలో రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ జన పాల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మరియు డిఏలు ప్రకటిస్తామని డిఏ లు కూడా ఇవ్వడం లేదు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఉద్యోగులకు ఆరు డిఏ లు పెండింగ్లో పెట్టిన ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం అనేక మాటలతో ఉద్యోగులను మభ్యపెడుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు పిఆర్సి ప్రకటించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ఆరు డివిజన్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష..!!






**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 02 :**

రామగుండం పట్టణంలోని 25, 26, 27, 28, 29, 30 డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా డివిజన్లలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధిలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయకుండా శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఆర్అండ్‌బీ, విద్యుత్, పంచాయతీరాజ్, ఎన్టీపీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దీటి బాలరాజు, రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, 30వ డివిజన్ కార్పొరేటర్ ఇసంపల్లి అంజుల్, 27వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఆయేషా వాజిద్ ఖాన్, ఎండీ ఉస్మాన్ షరీఫ్, బుగ్గ రాములు గౌడ్, ఎండీ తాజ్, ఎండీ మోయిన్, అప్సర్, ఎండీ యాసీన్, సానకొండ లక్ష్మణ్, కునారపు ప్రేమ్ కుమార్, సాధుల శివ, బట్టూరి ప్రణయ్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి కేంద్రంలోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో జాబితా సవరణలో ప్రక్రియలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం వారి నివాసంలోని వివరాలను నమోదు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బి ఎల్ ఓ లూ రవి,మనోజ్, భారతి, ఆధ్వర్యంలో ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఓటర్ జాబితాల సవరణ ఎన్నికల సంఘం అధికార యంత్రాంగం పారదర్శకంగా నిర్వహించాలని,అర్హులు పేర్ల తొలగిపోకుండా, డూప్లికేట్ ఓట్లు కొనసాగకుండా చర్యలు తీసుకోవాల న్నారు, సర్పంచులు, కౌన్సిలర్లు, బి ఎల్ ఎ, బి ఎల్ ఓ లూ సామాన్యాయంతో ప్రతి ఇంటికి వెళ్లి జాబితాలను పరిష్కరించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదయెల్ల సహాయం అందించాలని డూప్లికేట్ నమోదులను గుర్తించి తొలగించాలని కోరారు. దేశ వ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితాల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయని. ఎన్నికల ప్రక్రియ పై ప్రజలకు విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఓటు సమాన విలువ కలిగి ఉంటుంది, ఓటు హక్కును కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాలు, వార్డులు,బూత్ ల వారిగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరులైన ఒక ఓటర్ కూడా తప్పి పోకుండా చూడాలని డూప్లికేట్ అనరులైన వారి ఓట్లను తొలగించి ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారు వాళ్ళు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ కుటుంబ సభ్యులతో కలిసి వివరాలను నమోదు చేశారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం నిజాంసాగర్, పెద్దకొడప్గల్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాలను పరిశీలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వల పరిశీలన -- రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలకు ఆదేశాలు మధ్యాహ్నం నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ డ్యాంలోని ప్రస్తుత నీటి నిల్వల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను నీటి నిల్వల వివరాలు అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 6.00 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత వర్షాకాల వ్యవసాయ సీజన్‌లో నారుమడులు, పంటల సాగుకు అవసరమైన మేర నీటిని విడుదల చేసేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.





# కామారెడ్డి బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా మోటూరి శ్రీకాంత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణానికి చెందిన 16 మంది బీజేపీ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా 39 వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మోటురీ శ్రీకాంత్ మాట్లాడుతూ తనకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా రెండవ సారి అవకాశం ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, తోటి కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు మున్సిపల్ లో ప్రజల పక్షాన , కామారెడ్డి పట్టణ అబివృద్ధి కి , సమస్యల పరిష్కారం కోసం గళం విప్పుతానని అన్నారు. అంతే కాకుండా భారతీయ జనతా పార్టీ పటిష్టతకు తోటి కౌన్సిలర్ లతో కలిసి బూత్ స్థాయిలో పని చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తానని అన్నారు.



# కళాశాలల బంద్ విజయవంతం

## నీల నాగరాజు

## బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పాత పద్ధతిలోనే ఫీజు రీయాంబర్స్మెంట్ అమలు చేయాలని, ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం తలపెట్టిన కాలేజీల బంద్ విజయవంతంగా ముగిసింది.ప్రయివేట్ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయని,ప్రభుత్వ కళాశాలలను బంద్ చేయించుడం జరిగింది.ఫీజు రీయాంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నటువంటి జీఓ 9 ని తక్షణమే రద్దు చేసి పాత పద్ధతిలోనే అమలు చేయాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిరంతరం చేపడతామని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్,బిసి ప్రధాన కార్యదర్శి దయాకర్, ప్రవీణ్,సంతోష్,వినీత్, ప్రభు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఎల్లారెడ్డి మండలం శబ్దల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి మండలం శబ్దల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ నాణ్యత, బిల్లుల చెల్లింపుల పరిస్థితిపై ఆరా తీశారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చూడడమే ఇటువంటి పర్యటనల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, తహసీల్దార్, ఎంపీడీఓ, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు గద్దె దిగాలి : వేల్పూర్ భూమయ్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు సూర నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. రైతు, కూలీల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వాలకు పరిపాలించే నైతిక హక్కు లేదని, అలాంటి ప్రభుత్వాలు గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్టం వంటి విధానాలు రైతు వ్యతిరేకంగా ఉన్నాయని, అవి రైతు కూలీల జీవనాధారాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ రైతులను భూముల నుంచి దూరం చేసే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని భూమయ్య ఆరోపించారు. ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలతో రైతు కూలీల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, భూమిలేని పేదలకు భూముల పంపిణీ, ప్రతి ఇంటికి ఉద్యోగం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు.భూమిలేని పేద రైతులకు భూములు పంపిణీ చేయాలని, పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీలు, ఫ్యూచర్ సిటీ పేరుతో భారీగా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం గ్రామీణ ఆర్థికాభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రైతు, కూలీ, పేద ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సీహెచ్ సుజాత, జిల్లా కార్యదర్శి ఏ స్వరూప, దోమట రంజిత్, పి భూపాల్, మహ్మద్ ఆరిఫ్, మహ్మద్ ఆశబిన్ తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డిలో రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.రైల్వే పోలీసుల వివరాల ప్రకారం, ఉదయం సుమారు 9.40 గంటలకు ముందు ట్రాక్ నంబర్ 513/9–10 వద్ద 40 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు గుర్తించారు. ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేపట్టారు.మృతుడు సుమారు 5 అడుగుల 2 అంగుళాల ఎత్తు, చామనచాయ రంగు, గుండ్రటి ముఖం, నల్లని వెంట్రుకలు కలిగి ఉన్నాడు. కుడి చేతిపై "జే నర్సింలు" అనే పచ్చబొట్టు ఉండగా, అదే చేతికి వెండి కడియం ధరించి ఉన్నాడు. మెడలో నల్లని దారంతో రాగి తాయెత్తు ఉంది. మృతుడు తెలుపు రంగు, గోధుమ రంగు పూల డిజైన్ ఉన్న షర్టు, గ్రే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే కామారెడ్డి రైల్వే పోలీస్ స్టేషన్‌లోని రైల్వే ఎస్సై సాధు లింబాద్రిని 87126 58614 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ యు జి సి అఫైర్స్ డైరెక్టర్ గా డా.పాత నాగరాజు నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి అర్థశాస్త్ర విభాగానికి చెందిన సహ ఆచార్యులు, మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ నాగరాజు పాత కు యుజిసి డాక్టర్ నాగరాజు పాత గతంలో అర్థశాస్త్ర విభాగాధిపతిగా,పాఠ్య ప్రణాళిక సంఘ అధ్యక్షులుగా,ప్రిన్సిపల్ గా, ప్లేస్మెంట్స్ అండ్ ట్రైనింగ్ సెల్ డైరెక్టర్ గా,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించారు.యుజిసి అఫైర్స్ డైరెక్టర్ గా నియామకమైన డాక్టర్ పాత నాగరాజుకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## లబ్ధిదారులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద పూర్తయిన ఒక ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తోందని పేర్కొన్నారు.ఇంటి నిర్మాణ నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్, లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సహాయంపై ఆరా తీశారు. మిగిలిన గృహ నిర్మాణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుకు త్వరగా అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







# అనంతపల్లి పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

## ఇంటి ఇంటి నుంచిఘనంగా బోనాలతో మహిళలు

## ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ గ్రామ ప్రజలతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు ఇచట గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయం నిర్మాణ దాత బైరి నర్సయ్య శారద కుటుంబ సభ్యులు చిలుక బాబు సర్పంచ్‌ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ పాలక వర్గం సభ్యులు స్వర్గం కిరణ్ ఐతం అంజయ్య ఐతం లహరి శ్రీనివాస్ కంబాల లక్ష్మీ కవ్వంపెల్లి కళ్యాణ్ కంబాల సతీష్ మరియు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు













# నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై కేసు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాల బస్సుల భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ హెచ్చరించారు.జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ (మెడికల్) కిట్, తాగునీటి సౌకర్యం, డ్రైవర్‌తో పాటు అటెండర్ అందుబాటులో ఉండటం, ఎమర్జెన్సీ డోర్ పనితీరు వంటి అంశాలను పరిశీలించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వైపర్లు, రివర్స్ హారన్‌తో పాటు వాహనం ఫిట్‌నెస్‌కు సంబంధించిన అన్ని పరికరాలు సక్రమంగా పనిచేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని రెండు స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ తెలిపారు.







# నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించిన బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

### చెరువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు కీలక ఆదేశాలు

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రగతి నగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణతో పాటు వాటి పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తుర్క చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పత్తికుంట చెరువు, మేడికుంట చెరువు, అంబీర్ చెరువు అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. కొత్త వీధి దీపాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే 2బీహెచ్‌కే గృహ సముదాయాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు. నిజాంపేట సర్కిల్ అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిజాంపేట సర్కిల్ ఉప కమిషనర్ షబ్బీర్ అలీ, డిప్యూటీ తహశీల్దారు ఉమామహేశ్వర రెడ్డి, ఇరిగేషన్ డిఈ రూప్ లాల్, వీరారెడ్డి, ఎఈ రవి, ఇంజనీరింగ్ శాఖ, జలమండలి శాఖ అధికారులు మరియు నిజాంపేట





కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కోర్టు శిక్షలు

### జిల్లాలో మొత్తం 30 డ్రంక్ అండ్ డ్రైవ్ శిక్షలు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమేకాకుండా, మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టే చర్య అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

# తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రజా గాయకుడు. దేశపతి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. మన తెలంగాణ రిపోర్టర్ కావాలి రత్నం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

కవి గాయకుడు ప్రస్తుతం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో శాలువతో సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఆయన తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టపడి పాటల రూపముగా గాని కవితల రూపంలో గానీ తెలంగాణ సాధించడం కోసం ఎంతో కష్టపడి ముందుకు నడిచిన పోలీసు వారికి లొంగకుండా తెలంగాణ ప్రజల కోసం ఆంధ్ర వాళ్లను తరిమి కొట్టడం కోసం ఎంతో కృషిచేసిన వ్యక్తి మన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మన తెలంగాణ సాధించడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ కోసం ఎంతో పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ మల్లేశం చెన్నారెడ్డి నర్సింలు కే రత్నం తదితరులు పాల్గొన్నారు.



# షాపూర్ నగర్ పాఠశాలను సందర్శించిన తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్



తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను సందర్శించారు .తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి కుత్బుల్లాపూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సి యు ఆర్ ఈ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సి యు ఆర్ ఈ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, సి యు ఆర్ ఈ నిధులు, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.



# అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజీపురి కాలనీలో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్ మంత్రి సత్యనారాయణ. సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ సాంప్రదాయంలో ముఖ్యంగా హైదరాబాద్ సంస్కృతిలో బోనాల ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. భగవంతుని పూజించడం వలన క్రమశిక్షణ తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బోనాల ఉత్సవాలకు ఆలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన కమిటీ సభ్యులకు మరోసారి అభినందనలు తెలియజేశారు. ఈ లికార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు. అరుణ్ రెడ్డి.. ప్రవీణ్ కుమార్ గుప్తా. శ్రీనివాస్. బాలు. శ్రీకాంత్ రెడ్డి. ఉపేందర్ రెడ్డి. బాబు. భాస్కర్. సునీల్ రెడ్డి సంపత్ రెడ్డి. బసవేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



# నాలాలుగా మారిన రాజీవ్ గృహకల్ప కాలనీ రోడ్లు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లో గల రాజీవ్ గృహకల్ప 5వ బ్లాక్ దగ్గర గల కాలనీ మూడు దారులు కలిసేరోడ్డు మురుగునీరుతో నిండిపోయింది. అదొక్కటే కాకుండా రోడ్లపైన చెత్తకూడా పేరుకుపోయింది. ధీంతో అక్కడికాలనీవాసులు అసలు మా నియోజకవర్గంలో డివిజన్ లో నాయకులు ఉన్నారా లేరా అని దిక్కుతోచనిరీతిలో దీనంగా పత్రికల ద్వారా అప్పీలు చేస్తున్నారు. మేము మనుషులమని గుర్తించి నాయకులుగాని, అధికారులుగాని స్పందించి అక్కడి సమస్యను పరిష్కరించగలరు అని మనవి చేస్తున్నారు.




# కుత్బుల్లాపూర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమం

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మరియు కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి తిప్పరపు లక్ష్మణ్ మాదిగ ఎమ్ ఎన్ సి జిల్లా అధ్యక్షులుకేశపాగ రాంచందర్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని మాదిగలు విద్యా ఉద్యోగాల్లో రాణించాలని వారు కోరారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ జులై 7న ఎమ్ ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ, మాదిగ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, మహాజన సోషలిస్టు పార్టీ నాయకురాలు ఆరెకటిక జ్యోతి, బాచుపల్లి మండల్ అధ్యక్షులు ఏసన్న మాదిగ, విజయ్ మాదిగ, ఎర్రోళ్ల రామకృష్ణ మాదిగ, రాజేందర్ పిల్లై, మరియు మాదిగ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించుకుందాం..

### ఆలయ కమిటీలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

### బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించే బోనాల మహోత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్ కేపీ వివేకానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే నిధులను పొందేందుకు అర్హత కలిగిన అమ్మవారి ఆలయ కమిటీలు 2026 జూలై 5వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అవసరమైన పత్రాలతో దరఖాస్తు సమర్పించాలని కోరారు. దరఖాస్తుతో పాటు ఈ క్రింది పత్రాలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. కమిటీ లెటర్‌హెడ్‌పై వినతిపత్రం....
ఆలయ కమిటీ బ్యాంకు ఖాతా వివరాల (పాస్‌బుక్/బ్యాంకు అకౌంట్) ప్రతిని...
కమిటీ సభ్యుల ఆధార్ కార్డు ప్రతులను.... ఆలయానికి సంబంధించిన మూడు వేర్వేరు ఫొటోలను.... సమర్పించే ప్రతి పత్రంపై కమిటీ అధికారిక ముద్ర (స్టాంపు)తో పాటు కమిటీ ప్రతినిధుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి అమ్మవారి ఆలయ కమిటీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని, బోనాల మహోత్సవాలను మరింత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా మరియు వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.